# యూనిట్-2

1. రాష్ట్ర ప్రణాళికలను దేనికి అనుగుణంగా రూపొందిస్తారు? **జ: కేంద్ర ప్రణాళికలు**
2. ప్రణాళికల ప్రధాన లక్ష్యం?

**జ: సంతులిత ప్రాంతీయ అభివృద్ధి సాధించటం**

3. ఆంధ్రరాష్ట్రం ఎప్పుడు ఏర్పాటైంది?

**జ: 1953, అక్టోబర్ 1 (కర్నూలు రాజధానిగా)**

4. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రాంతాలు?

**జ: 1. ఆంధ్రప్రాంతం 2.రాయలసీమ**

5. 1953, అక్టోబర్ 1కి ముందు ఆంధ్రరాష్ట్రం దేనిలో భాగంగా ఉండేది?

**జ: మద్రాసు రాష్ట్రం**

6. ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ఏర్పడింది?

**జ: 1956 నవంబర్1 (హైదరాబాద్ రాజధానిగా)**

7. ఆంధ్రప్రదేశ్‌లో మిళితమైనవి?

**జ: 1. ఆంధ్రరాష్ట్రం 2. హైదరాబాద్ రాష్ట్రం**

8. ఆంధ్రరాష్ట్రం ఏ ఒప్పందం ప్రకారం ఏర్పడింది?

**జ: శ్రీ భాగ్ ఒడంబడిక (మద్రాస్‌లో జరిగింది)**

9. ఆంధ్రప్రదేశ్ ఏ ఒప్పందం మేరకు ఏర్పడింది?

**జ: పెద్దమనుషుల ఒప్పందం(ఢిల్లీలోజరిగింది)**

10. రాష్ట్ర ప్రణాళికలను ఎవరు రూపొంది స్తారు? **జ: రాష్ట్ర ప్రణాళికల బోర్డ్**
11. రాష్ట్ర ప్రణాళికలను ఎవరు ఆమోదిస్తారు?

**జ: కేంద్ర ప్రణాళికల సంఘం**

12. రాష్ట్ర ప్రణాళికలను వేటి ఆధారంగా రూపొందిస్తారు?

**జ: రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ నివేదికల ఆధారంగా**

13. ప్రణాళికల రూపకల్పనకు మూలం?

**జ: రాష్ట్ర ఆర్థిక వనరులు (రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక ఆధారంగా)**

14. రాష్ట్ర ప్రణాళిక బోర్డు ప్రణాళికలను తయారు చేస్తున్నపుడు సహకరించేవాళ్లు?

**జ: కేంద్ర ప్రణాళిక శాఖ**

15. రాష్ట్ర ప్రణాళికా బోర్డ్ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

జ: **రాష్ట్ర ముఖ్యమంత్రి**

16. రాష్ట్ర ప్రణాళిక బోర్డ్‌లో ఉండేవారు?

జ: **చైర్మన్, వైస్-చైర్మన్, 6 నుంచి 9 మందిసభ్యులు ఉంటారు. (ప్రస్తుతం సభ్యులను నియమించలేదు)**

17. రాష్ట్ర ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్?

జ: **కె. స్వామినాథన్**

18. రాష్ట్ర ప్రణాళికలకు రావలసిన నిధులు ఎలా సమకూరుతాయి?

జ: **1. రాష్ట్ర ప్రభుత్వ వనరుల ద్వారా**

**2. కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయం ద్వారా**

19. ప్రణాళికలు లక్ష్యంగా పెట్టుకున్న ఖర్చును ఏమంటారు? **జ: పరివ్యయం**

20. ఆంధ్రప్రాంతానికి సంబంధించిన మొదటి ప్రణాళిక పరివ్యయం? **జ: 64.43 కోట్లు**

21. ఆంధ్రప్రాంతానికి సంబంధించి మొదటి ప్రణాళిక పరివ్యయంలో వాస్తవ ఖర్చు ఎంత?

జ: **64.52 కోట్లు**

22. హైదరాబాద్ రాష్ట్రంలో మొదటి ప్రణాళిక ఖర్చును ఏ విధంగా తీసుకున్నారు?

జ: **ఆంధ్రప్రాంతం మొత్తం ఖర్చులో సగభాగం (32.26 కోట్లు) తీసుకున్నారు**

23. ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రణాళికా వ్యయం మొదటి ప్రణాళికకు ఎంతగా అంచనా వేశారు?

జ: **96.78 కోట్లు**

ఆంధ్రప్రాంతం ఖర్చు- 64.52కోట్లు,

తెలంగాణా ప్రాంతం ఖర్చు-32.26 కోట్లు, మొత్తం- 96.78 కోట్లు

24. మొదటి ప్రణాళికా కాలంలో అత్యధిక వ్యయం దేనిపై చేశారు?

జ: **విద్యుత్ రంగం- 39.1శాతం 37.84 కోట్లు**

25. మొదటి ప్రణాళికలో వ్యయం వరుసగా

జ: **విద్యుత్ రంగం – 37.84కోట్లు(39.1 శాతం), నీటిపారుదల – 21.86 కోట్లు (22.6 శాతం), సామాజిక సేవలు –20.21కోట్లు (20.9 శాతం)**

26. మాచ్‌ఖండ్ ప్రాజెక్ట్ ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభించారు? **జ: మొదటి ప్రణాళిక**

27. మాచ్‌ఖండ్ ప్రాజెక్ట్‌ను ఏ రాష్ట్ర సహాయం తో ప్రారంభించారు? **జ: ఒరిస్సా**

28. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎప్పుడు నిర్మించారు?

జ: **1955, డిసెంబర్ 10 (1వ ప్రణాళిక)**

29. హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఎప్పుడు స్థాపించారు?

జ: **1948 (1952లో జవహర్‌లాల్ నెహ్రూ జాతికి అంకితం చేశారు) (1వ ప్రణాళిక)**

30. హైదరాబాద్‌లో భారత ఎలక్ట్రికల్స్‌ను ఎప్పుడు స్థాపించారు? **జ: 1954**

31. పరిశ్రమలు, ఖనిజాభివృద్ధికి మొదటి ప్రణాళికలో ఎంత కేటాయించారు?

జ: **1.5 శాతం**

32. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (CDP) ఎప్పుడు స్థాపించారు?

జ: **1952, అక్టోబర్ 2 (1వ ప్రణాళిక)**

33. నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ప్రోగ్రామ్ (NES) ఎప్పుడు స్థాపించారు?

జ: **1953, అక్టోబర్ 2 (1వ ప్రణాళిక)**

34. సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన కమిటీ?

జ: **బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ (1957)**

35. మొదటి ప్రణాళిక ప్రారంభంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 39 లక్షల టన్నులు కాగా, ప్రణాళిక అంతానికి ఎంతకు పెరిగింది?

జ: **55 లక్షల టన్నులు**

36. మొదటి ప్రణాళిక అంతానికి అదనంగా ఎంత విద్యుత్ సామర్థ్యం ఏర్పాటు చేశారు?

జ: **56 మోగావాట్ల విద్యుత్**

37. రెండో పంచవర్ష ప్రణాళిక కాలం?

జ: **1956–61**

38. APCS ACT - Andhra Pradesh State co-operative societies Act ఎప్పుడు ప్రారంభించారు?

జ: **1964 (మూడో ప్రణాళిక)**

39. APCOB - Andhra Pradesh Co-operative Bank ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభించారు?

జ: **3వ ప్రణాళిక (1963 ఆగస్ట్ 4)**

40. ఆంధ్రప్రదేశ్‌లో అమలైన మొదటి ప్రణా ళిక ఏది? **జ: రెండో ప్రణాళిక**

41. ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిస్థాయిలో అమలైన మొదటి ప్రణాళిక ఏది? **జ: 3వ ప్రణాళిక**

42. రెండో ప్రణాళిక పరివ్యయం ఎంత?

జ: **179.85 కోట్లు**

43. రెండో ప్రణాళికకు కేంద్రప్రభుత్వం చేసిన సహాయం? **జ: 92.73 కోట్లు**

44. రెండో ప్రణాళిక మొత్తం వ్యయం ఎంత?

జ: **188.6 కోట్లు**

45. రెండో ప్రణాళికలో దేనికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు?

జ: **నీటిపారుదల రంగం – 65.54 కోట్లు (36.4 శాతం)**

46. రెండో ప్రణాళిక ప్రాధాన్యం వరుసగా..

జ: **నీటిపారుదల రంగం –రూ.65.54 కోట్లు (36.44 శాతం), సామాజిక కమ్యూనిటీ సేవల రంగం–33.15 కోట్లు (18.74 శాతం), విద్యుత్, శక్తి రంగం – 38.53 కోట్లు (21.42 శాతం), గ్రామీణాభివృద్ధి రంగం – 16.32 కోట్లు (9.07 శాతం)**

47. రాష్ట్రంలో ఖనిజ సంపద అభివృద్ధికి ఏర్పాటు చేసిన సంస్థ?

జ: **ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) 1961**

48. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రారంభించిన సంస్థలు?

జ: **ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ 1956, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్– 1960**

49. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ యాక్ట్ (SFC-Act) ఎప్పుడు చేశారు? **జ: 1951**

50. దేశంలోని SFC ల సంఖ్య ఎంత? **జ: 18**

51. రక్షణ రంగానికి సంబంధించిన విడి పరి కరాలు తయారు చేసే ప్రాగా టూల్స్ సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?

జ: **1959, హైదరాబాద్‌లో**

52. ప్రాగా టూల్స్ సంస్థను ఎవరి సహాయం తో ప్రారంభించారు? **జ: ఫ్రాన్స్, జపాన్**

53. నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు? **జ: 1960**

54. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఎపుడు ప్రారంభించారు? **జ: 1958**

55. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎప్పుడు ప్రారంభించారు? **జ: 1957**

56. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఎప్పుడు ప్రారంభించారు? **జ: 1959**

57. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్‌ని ప్రస్తుతం ఏ విధంగా విభజించారు?

జ: **1999 ఫిబ్రవరి 1 న** APTRANSCO, AP GENCO **లుగా వర్గీకరించారు.**

58. APSRTC ఎప్పుడు ఏర్పడింది?

జ: **1958 జనవరి 11**

59. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ: **విశాఖపట్టణం 1960లో**

60. రెండో ప్రణాళికా కాలంలో ఏర్పడిన వివిధ సంస్థలు?

జ: APSFC -1956, APSRTC -1958, SWC -1958, Praga Tools -1959, APSEB -1959, HZL -1960, NBCC- 1960,, PH &MES -1960, APIDC - 1960, APIDC -1960, APMC - 1961

61. సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం IADP-Intensive Agriculture District Programme) ఎప్పుడు ప్రారంభమైంది?

జ: **1960–61**

62. IADP పథకం కింద ఎ.పి.లో ఎంపికైన జిల్లా ఏది?

జ: **పశ్చిమ గోదావరి (1960)**

63. IADP పథకంలో దేశం మొత్తం ఎన్ని జిల్లాలను ఎంపికచేశారు? **జ: 7**

64. పశ్చిమ గోదావరి జిల్లాలో ఏ పంటపై పరిశోధన జరిగింది? **జ: వరి**

65. రెండో ప్రణాళిక కాలంలో పూర్తి చేసిన జలవిద్యుత్ కేంద్రం?

జ: **మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం**

66. రెండో ప్రణాళిక కాలంలో స్థాపించిన థర్మల్ విద్యుత్ కేంద్రాలు?

జ: **రామగుండం, నెల్లూరు**

67. రెండో ప్రణాళిక అంతానికి అదనంగా ఎన్ని హెక్టార్లకు సాగునీరు అందించారు?

జ: **1 లక్షల 97వేల హెక్టార్లు**

68. రెండో ప్రణాళిక అంతానికి ఎంత అదనపు విద్యుత్ సామర్థ్యం కల్పించారు?

జ: **114 మెగావాట్లు**

69. రెండో ప్రణాళిక అంతానికి తలసరి విద్యుత్ వినియోగం ఎంతకు పెరిగింది?

జ: **7 యూనిట్ల నుంచి 15 యూనిట్లకు**

70. ఎ.పి.లో మొదటి భూగరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు చేశారు?

జ: **1961**

SAKSHI